TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 233 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, జులై 24, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్

వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి

స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు

మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు

పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు

ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా

అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు

అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు

పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం

బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు

బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

కొన్ని ఆశలు... మరికొన్ని ఆకాంక్షలు ?

2

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన-నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన-ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

బంగారం, సెల్‌ఫోన్లపై సుంకాల తగ్గింపు

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

బంగారం, వెండితో పాటు మొబైల్ ఫోన్ల ధరలు కూడా తగ్గనున్నాయి. మొబైల్ ఫోన్లు, మొబైల్ సంబంధిత విడి విభాగాలపై కస్టమ్ డ్యూటీని 15 శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బంగారం, వెండిపైన కస్టమ్స్ సుంకాన్ని ఆరు శాతం తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ-కామర్స్‌పై టీడీఎస్‌ను కూడా తగ్గించారు.ఆరు నెలల్లో కస్టమ్స్ సుంకం విధానాన్ని సమగ్రంగా సమీక్షించాలని నిర్ణయించినట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 1961 నాటి ఆదాయ పన్ను చట్టాన్ని కూడా సమగ్రంగా రివ్యూ చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు.

బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు

హర్షం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్

అమరావతి,జూలై 23(పీపుల్స్ మోటివేషన్):

కేంద్రం ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులపై ఆ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్ర ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనలకు నేను చాలా సంతోషిస్తున్నాను, ఆమెకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇవి ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక అభివృద్ధితోపాటు సామాజిక లక్ష్యాలను సాధించడంలో దోహదకారి అవుతాయి. మా పోరాటాన్ని గుర్తించి, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటిపారుదల, మానవ వనరుల అభివృద్ధి వంటి అన్ని ముఖ్యమైన రంగాలను స్పృశిస్తూ.. ప్రత్యేకతతో కూడిన సంపూర్ణ ప్యాకేజీ అందించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చాలా గర్వకారణం.అమరావతి, పోలవరానికి అందించిన సహకారాన్ని నేను ప్రత్యేకంగా ప్రస్తావించాలనుకుంటున్నాను. నవ్యాంధ్ర చరిత్రలో ఈ రోజు.. మరచిపోలేని శుభదినం. ఇది రాష్ట్రాభివృద్ధి కోసం.. తమ కలలు నెరవేర్చుకొనేందుకు ఇది తొలి అడుగు అని మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

విషాదాంతం అయిన ఎంపిడివో అదృశ్యం

6

విజయవాడ ఏలూరు కాలువలో మృతదేహం లభ్యం

కేంద్రబడ్జెట్‌లో ఎపికి ఆదరణ

ప్రధాని మోడీ, నిర్మలకు బాబు కృతజ్ఞతలు

5

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం

ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా

స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కెటిఆర్

2

ఎపికి బడ్జెట్‌లో వరాల జల్లు

అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు

పోలవరం పూర్తికి బడ్జెట్‌లో హామీ

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి వరాల జల్లు కురిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. అలాగే, హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఏపీ విభజన చట్టానికి కట్టుబడి ఉన్నాం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తాం. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం.' అని విత్త మంత్రి పేర్కొన్నారు.

బుధవారం । జులై । 24 । 2024

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

02 జనరల్ న్యూస్

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం
ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా
స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కెటిఆర్

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్ దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ బడ్జెట్ తెలియ జేస్తోందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులపైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు.. సంతోషమే. కానీ ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు అని కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కేంద్రబడ్జెట్‌లో ఎపికి ఆదరణ

ప్రధాని మోడీ,నిర్మలకు బాబు కృతజ్ఞతలు

అమరావతి,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి నిధులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ప్రజల తరఫున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్ ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించేలా బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం' అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు

రైల్వేకోడూరు : చిట్వేలి మండలం వెంకటరాజు పల్లి ఉన్నత పాఠశాలలో 2023-24 లో పదవ తరగతి నందు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం చేశారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు, దాతల తల్లిదండ్రులు భాస్కర్, ధీమతి, శివయ్య, హరిత లు ప్రథమ స్థానం పొందిన వై. హర్షవర్ధన్(531) కు 60 వేలు, రెండవ స్థానం పొందిన పి. రాజశ్రీ(518) కి 30 వేలు, మూడవ స్థానం పొందిన కె. నిత్యాషాకు(508) 20 వేల రూపాయల నగదును అందించారు.

కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు

9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్సెసరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడుతూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని అవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

డీలర్ల ఖాళీల భర్తీకి చొరవ

కలెక్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే

కామారెడ్డి,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్‌కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్ధిదారులు లేక పోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో ఖాళీగా ఉన్న 42 రేషన్ షాపుల్లో డీలర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. చాలా గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను కలిసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. దీంతో పౌరసరఫరాల అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ఖాళీగా ఉన్న రేషన్ షాపుల వివరాలను తెలుసుకొని వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ఖాళీగా ఉన్న గ్రామాల్లో పక్క గ్రామ డీలర్లకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు. కొన్ని షాపులకు 10 ఏళ్లుగా ఇన్‌చార్జి ఉంటున్నారు. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో 2 నియోజక వర్గాలు వస్తాయి. ఈ డివిజన్లలో ఖాళీగా ఉన్న 42 షాపుల డీలర్ల భర్తీ కోసం ఆర్డీవోలు నోటిఫికేషన్ జారీ చేశారు. కామారెడ్డి డివిజన్లో 34, ఎల్లారెడ్డి డివిజన్లో 8 షాపులకు నోటిఫికేషన్ ఇచ్చారు. గ్రామాల వారీగా రిజర్వేషన్లను కూడా ప్రకటించారు. భిక్కనూరు మండలంలో 5, దోమకొండలో 2, కామారెడ్డిలో 8, పాల్వంచలో 2, రాజంపేటలో 5, రామారెడ్డిలో 5, సదాశివనగర్‌లో 4, తాడ్వాయిలో 3, ఎల్లారెడ్డిలో 2, లింగంపేటలో 1, నాగిరెడ్డిపేటలో 5 షాపుల భర్తీకి నోటిఫికేషన్? ఇచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. బాన్సువాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ని జుక్కల్, బాన్సువాడలో 47 షాపుల్లో కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు.

పీపుల్స్ మోటివేషన్
తెలుగు దినపత్రిక
People's Motivation

బుధవారం | జులై | 24 | 2024

ప్రజాస్వామ్యానికి నిలువుటద్దంలా విశాఖ సంసిద్ధ ఇంటర్నేషనల్ స్కూలులో ఎన్నికల ప్రక్రియ



విశాఖపట్నం, జూలై 23 (పీపుల్స్ మోటివేషన్):-

సాధారణ ఎన్నికలలో నోటాతో సహా నూటికి నూరు శాతం పోలింగ్ కై భారత ఎన్నికల కమిషనర్ నెలల తరబడి ఎంతగా పాటుపడుతున్నదో మనమందరం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో విశాఖపట్నం గాజువాక బీహెచ్ఈఎల్ ప్రాంతంలోని సంసిద్ధ ఇంటర్నేషనల్ స్కూల్ లో రెండు రోజులు పాటు ప్రజాస్వామ్యానికి నిలువటద్దంలా విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ స్థానంతో పాటు పాఠశాల కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థిని విద్యార్థులు రహస్య పద్ధతిలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలతగా ఆరో తరగతి విద్యార్థిని చి. వేదుల కృత్తిక (నిమ్మరాజు) తన ఓటు వేసి పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది.మరుసటి రోజు స్ట్రాంగ్ రూములను తెరిచి ఓట్ల లెక్కింపు జరిపించారు. ఈ ఎన్నికల్లో అర్. తనుష్ (హెడ్ బాయ్) రేవతీ శేషాద్రి (హెడ్ గర్ల్)హరి కీరత్ సింగ్ (డిప్యూటీ హెడ్ బాయ్) కావ్యా (డిప్యూటీ హెడ్ గర్ల్)గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ గవర్నింగ్ మాజీ సభ్యులు నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ.. విజేతలతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజాస్వామ్యం పరెడివిల్లా లంటే నూటికి నూరు శాతం ఎన్నికలు అవసరం అన్నారు.ఇందుకు పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలలో ఇలాంటి ఎన్నికలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంలో స్కూలు ప్రిన్సిపల్ జి భారతి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో మరో ప్రపంచం చూసేందుకు ఏ విధంగా ముందడుగు వేయాలో విద్యార్థి దశలోనే శిక్షణ ఇస్తున్నామని ఈ ప్రక్రియ పాఠశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలువగలదన్నారు. యువ అభ్యాసకాలతో బాధ్యత పౌర కర్తవ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమని తాము భావిస్తున్నామన్నారు. ఇలాంటి ప్రక్రియలలో తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వీరిలో అంకితభావంతో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నారని భారతి అన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి, కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు తదితరులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

విభజిత ఆంధ్రప్రదేశ్ కు మేలుచేసే బడ్జెట్ ఇది

కేంద్ర బడ్జెట్ పట్ల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హర్షం

డిల్లీ, జులై 23 (పీపుల్స్ మోటివేషన్):-

విభజిత ఆంధ్రప్రదేశ్ కు మేలు చేసే బడ్జెట్ ఇదని, మంగళవారం పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేస్తూ కేంద్ర బడ్జెట్ 2024-25 ఆహార, ఇంధనేతర ద్రవ్యోల్బణం 3.1 శాతానికి పరిమితమైందని %-% దేశవ్యాప్తంగా అన్ని పంటలకు మద్దతు ధరలు గణనీయంగా పెంచేందుకు %-% కనీసం 50 శాతం మిగులు ఉండేలా మద్దతు ధరలు సవరించేందుకు %-% ద్రవ్యోల్బణం 4 శాతానికి పరిమితం చేయాలనే లక్ష్యంతో సాగుతుందని %-% ఉపాధి, నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఈ, మధ్యతరగతి కేంద్రంగా బడ్జెట్ %-% వాతావరణ మార్పులకు అనుగుణంగా నూతన వంగడాలు %-% వ్యవసాయంలో ఉత్పాదకత పెంపు, స్వయం సమృద్ధి సాధించడం ప్రధానం %-% 9 ప్రధానాంశాల ఆధారంగా ఈ బడ్జెట్ తయారైందని - పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే ప్రయత్నం %-% వెరుశెనగ, పొద్దుతిరుగుడు, నువ్వుల ఉత్పాదకత పెంచేలా చర్యలు %-% కూరగాయల ఉత్పత్తికి త్వరలో మెగా క్లస్టర్లు ఏర్పాటు - వినియోగం ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దగ్గరలోనే కూరగాయల ఉత్పత్తి క్లస్టర్లు %-% వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, సుస్థిరత సాధనకు ప్రాధాన్యం %-% కూరగాయల సప్లయ్ చైన్ నిర్మాణానికి కొత్త స్టార్టప్ లకు అవకాశం - సేకరణ, నిల్వ, సరఫరాకు తగిన పెట్టుబడులు అందుబాటులోకి తెచ్చేందుకు %-% కూరగాయలు ఉత్పత్తి చేసే 6 కోట్ల మంది రైతుల డేటా సేకరణ %-% సహకార రంగాన్ని సుస్థిరం చేసేందుకు నిర్మాణాత్మక విధానాలు రూపకల్పన %-% ఉద్యోగాల కల్పన, నైపుణ్యాభివృద్ధికి రెండో ప్రాధాన్యత ఉంటుందని ఎంపీ శబరి వివరించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు ప్రత్యేక సాయం - అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని అదనపు నిధులు %-% పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం %-% పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు %-% హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు %-% ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం %-% భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందని %-% ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం %-% విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని నోడ్ లకు ప్రత్యేక సాయం %-% హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు - కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు %-% విశాఖ-చెన్నై కారిడార్ లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్ లో ఓర్వకల్లుకు నిధులు %-% ఏపీలోని వెనుకబడిని ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ %-% రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు - చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థికసాయం %-% ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్బీ బ్యాంకు బ్రాంచ్ లు ఏర్పాటు %-% ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్ ఫాం ఏర్పాటు - 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పన %-% వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు %-% 12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రాలు ఏర్పాటు %-% పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం %-% కార్మికుల నివాసం కోసం పారిశ్రామిక కేంద్రాల్లో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం %-% మినరల్ మిషన్ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా కీలక ఖనిజాల గుర్తింపు, ఎగుమతులకు ప్రణాళిక %-% ఆఫ్ షోర్ మైనింగ్ కు నూతనం విధానం %-% సాగరగర్భంలో ఖనిజ నిక్షేపాల అన్వేషణ, తవ్వకాల కోసం ప్రత్యేక ప్రణాళిక కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ద్వారా తెలపడం పట్ల శబరి హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసేందుకు, అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమ, ఉత్తరాంధ్రకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగం అని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు నిదర్శనం ఈ బడ్జెట్ కేటాయింపులే అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు.

స్వాతంత్ర్యంతో పాటు స్వయం సమృద్ధి

పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన తిలక్

ముంబై,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. . 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన - 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడి జయంతి నేడు! అలనాటి పోరాట యోధుడికి ఓ నివాళి!ఒక్కటి కాదు... ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమకారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్యవంతులను చేయటానికి, భారత జాతీయ అస్తిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునేవారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్ఛణెళి పుణె దగ్గర గ్లాస్‌వర్క్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం. ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు.

పెన్నా నదిలో నిలకడగా నీటి ప్రవాహం

పాత కడప చెరువుకు 100 క్యూసెక్కులు మళ్లింపు

కడప, జూలై 23 పీపుల్స్ మోటివేషన్):-

ఇటీవల కడప నంద్యాల జిల్లాలోని మోస్తారు భారీ వర్షాలు కురవడంతో కుందూ నది ద్వారా వస్తున్న వర్షపు నీరు పెన్నా నదికి చేరడంతో పెన్నా నదిపై వల్లూరు మండలం ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద. చెన్నూరు వద్ద నీటి ప్రవాహం నిలకడగా కొనసాగుతున్నది.600 క్యూసెక్కుల నీరు పెన్నా నది నుంచి చెన్నూరు సిద్ధవటం మీదుగా సోమశిల ప్రాజెక్టులోకి నీరు చేరుతున్నది. ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద కడప కేసీ కెనాల్ ద్వారా పాత కడప చెరువుకు అలాగే రాచనాయిపల్లి చెరుకు 100 క్యూషకులు నీరు కెనాల్ అధికారులు వదులుతున్నారు. పెన్నా నదిలో ఎంత శాతం ప్రవహిస్తున్నది ఆవినిమాయపల్లి ఆనకట్ట వద్ద కేసీ కెనాల్ అధికారులు. చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన పైనుంచి చెన్నూరు కు చెందిన సెంట్రల్ వాటర్ అధికారులు ఎప్పటికప్పుడు నీటిని పరిశీలిస్తున్నారు.

కడప కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల చిగురిస్తున్న ఆశలు!

కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి వరదనీరు తుంగభద్ర. కృష్ణానది కి వరద పోటెత్తడంతో శ్రీశైలం ప్రాజెక్టు ఎక్కువగ భాగంలో ఉన్న ప్రాజెక్టులు నిండి గేట్లు ఎత్తివేయడంతో వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతుండడంతో నంద్యాల జిల్లా కడప జిల్లా కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలోకి ఎనిమిది వందల నలభై అడుగులు పైబడి నీరు చేరింది. మరో నాలుగు రోజుల్లో శ్రీశైలం జలాశయంలో పూర్తి నీటిమట్టం చేరేందుకు అవకాశాలు ఉన్నాయి. దీంతో కెనాల్ కింద వరి సాగు చేసే రైతులు ఈసారి కెనాల్ కు నీరు అందుతుంది అన్ని ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు.

పత్తికొండ ఏబీవీపీ నూతన నగర కమిటీ ఏర్పాటు

పత్తికొండ, జులై 23 (పీపుల్స్ మోటివేషన్):-

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పత్తికొండ శాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నగర కార్యదర్శిగా అశోక్ నగర సహాయ కార్యదర్శిలుగా దేవనాద్, చరణ్, కళ్యాణ్ వివిధ ఆయమాలకు సంబంధించి కొంతమంది విద్యార్థులు నాయకులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రిస్వామి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... మంగళవారం బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ అజాద్ వంటి పుణ్యమూర్తులు జన్మించినటువంటి పుణ్యదినం, అటువంటి మహానుభావులు దేశ స్వతంత్రం కోసం తమదైన శైలిలో స్వతంత్ర ఉద్యమాన్ని నడిపినటువంటి మహానుభావుల యొక్క స్ఫూర్తిని ఇప్పుడు ఉన్నటువంటి భారతీయులలోనూ విద్యార్థులలోనూ నింపడం కోసం విద్యార్థి పరిషత్ క్యాంపస్ టు క్యాంపస్ వెళ్లి విద్యార్థులలో దేశభక్తి ని నింపుతూ విద్యార్థుల యొక్క సమస్యల కోసం పోరాటం చేయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని విద్యార్థి పరిషత్ సాధించినటువంటి అనేక విషయాలు నూతన విద్యా విధానం, 370 ఆర్టికల్ వంటి అనేక ఫలాలను నేడు విద్యార్థులుగా మనం కూడా అనుభవిస్తూ ఉన్నాం. ఇంకా మెరుగైన విద్యా విధానం కోసం విద్యార్థులుగా మనమందరం ఏకతాటిపైకి వచ్చి జాతీయ భావాన్ని వినిపించాల్సినటువంటి సందర్భాలు ఉన్నాయని తెలియజేశారు.

బుధవారం । జులై । 24 । 2024

04 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

అనాథ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం..

దేవనకొండ, జూలై 23 (పీపుల్స్ మోటివేషన్):-

దేవనకొండ కు చెందినా మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వై వీరేష్ కుమారుడు మోక్షిత్ సింహ మొదటి పుట్టినరోజు సందర్భంగా కోడుమూరు అనాథ వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశామని మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వై. వీరేష్ అన్నారు, వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఒక్కరోజైనా వారికి సంపూర్ణ ఆహారాన్ని అందించిన వారవుతారన్నారు.ప్రతి ఒక్కరూ ఇలాగే ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలన్నారు.ఇలాంటి సేవ కార్యక్రమాలు ఏఐఎస్ఎఫ్ లో చేరినప్పటినుంచి అలవరచుకున్నామని రక్తదానం, మరియు వృద్ధులకు అనాథలకు అన్నదాన కార్యక్రమాలు చేసేవాళ్లమని వారు అన్నారు.మాకుటుంబ సమేతంగా అందరు కలిసి, అనాథలు, వృద్ధులు ఆధ్వర్యంలో మా కుమారుడి మొదటి పుట్టినరోజు వారి మధ్య జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందిన్నారు.పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, జనసేన నాయకులు, మాజీ సైనికులు రామాంజనేయులు, మిత్రులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న... తెలగంశెట్టి

యు కొత్తపల్లి/ పిఠాపురం, జులై 23 (పీపుల్స్ మోటివేషన్):-

జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ సభ్యత్వాలు యు కొత్తపల్లి మండలం ఉప్పాడ లో ఘనంగా నిర్వహిస్తున్నామని సీనియర్ జనసేన పార్టీ సభ్యులు తెలగం శెట్టి వెంకటేశ్వరరావు మంగళవారం ఉదయం ఉప్పాడ జనసేన పార్టీ నాయకులు గంట విజయ్ కుమార్ స్వగృహంలో జనసేన పార్టీ కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలగంశెట్టి మాట్లాడుతూ ప్రతి ఒక్క జన సైనికులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఉప్పాడ లో గంట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క జనసేన కార్యకర్త ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు ఫోటో ఫోన్ నెంబర్ ఇచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేసి రాబోయే రోజుల్లో జనసేన పార్టీకి అండదండలుగా ఉండాలని వెంకటేశ్వరరావు కోరారు. ప్రతి ఒక్క జనసేన పార్టీ కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీతో పాటుగా మీ తోటి వారి జనసేన కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాల్గొని విధంగా చర్యలు చేపట్టాలని రాబోయే రోజుల్లో ప్రతీ కార్యకర్త జనసేన పార్టీ కోసం కృషి చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ నమోదు కార్యక్రమం వల్ల మీ కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాన్ హొల్ కి మూత పెట్టని అధికారులు

రైల్వేకోడూరు : రైల్వేకోడూరు పట్టణంలోని నరసరావుపేట వీధిలో డ్రైనేజ్ రిపేరు చేసి నెల రోజులైనా పంచాయతీ అధికారులు డ్రైనేజీపై మూత పెట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మ్యాన్ హొల్ కి మూత పెడితే బాగుంటుంది. పొరపాటున పిల్లలు ఆడుకుంటూ బండలు తీసేస్తే ప్రమాదాలు జరగవచ్చని, పంచాయతీ అధికారాలకు చెబుతున్నా పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మూత ఏర్పాటు చేయాల్సిందిగా వారు కోరారు.

తక్షణమే రైతు సహాయాన్ని అందించాలి

మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ రైతులు మంగళవారం రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి కావస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన 20వేల రూపాయలు హామీ అమలుపై ఎటువంటి ప్రకటన చేపట్టకపోవడం చాలా అన్యాయమని అన్నారు. తక్షణమే రైతులకు ఇస్తానన్న 20 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డ్స్ పరిశీలన

దేవనకొండ, జూలై 23 (పీపుల్స్ మోటివేషన్):-

ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేవనకొండలో మెడికల్ ల్యాబ్ ను మరియు ఆరోగ్య కార్యకర్తల నెలవారి వికాసం కేంద్రంలో సూపర్వైజర్లు రంగస్వామి జయలక్ష్మి శ్రీధర్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా వారి రికార్డ్స్ ను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఎన్ఎం లకు సీజనల్ మరియు స్టాప్ డయేరియా పట్ల అవగాహన కల్పించినట్లు వారు తెలియజేశారు.

జాప్ మండల సభ్యులకు జనసేన సభ్యత్వ నమోదు...

జనసేన వీర మహిళ అధ్యక్షురాలు బోయ సరోజ..

దేవనకొండ, జూలై 23 (పీపుల్స్ మోటివేషన్):-

జన సైనికులంతా తప్పనిసరిగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వంను నమోదు చేసుకోవాలని జనసేన వీర మహిళ అధ్యక్షురాలు బోయ సరోజ కోరారు. జనసేన నాలుగో విడత సభ్యత్వంలో విలేకరులకు తన సొంత ఖర్చులతో క్రియ శీలక సభ్యత్వం నమోదు చేపించారు. ఈ సందర్భంగా వీర మహిళ అధ్యక్షురాలు బోయ సరోజ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆలూరు తాలూకా జనసేన పార్టీ ఇన్చార్జి తెర్నేకల్ వెంకప్ప ఆదేశాల మేరకు దేవనకొండ మండలంలో సభ్యత్వ నమోదు చేపట్టినట్లు వివరించారు. జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, నూతన కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఏ పార్టీలో లేని విధంగా రూ. 5 లక్షల బీమా, 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు. కావున జన సైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జర్నలిస్టులకు నా సొంత ఖర్చులతో పార్టీలకి అతీతంగా సభ్యత్వం చేయించానని తెలిపారు. ఎందుకంటే జర్నలిస్టులకు గవర్నమెంట్ నుండిగాని, విలేకరుల ఆయా సంస్థల నుండి గాని ఎలాంటి జీత బెత్తం రావటం లేదని, వారి కుటుంబాలు పోషించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వానికి ప్రజలకు వారిది ఉంటూ 24 గంటలు పని చేస్తున్నారని సమయపాలన చూడకుండా ఏ సమయంలో పడితే ఆ సమయంలో వార్తలు సేకరణ కోసం వారి ద్విచక్ర వాహనాలు వేసుకొని ప్రయాణం చేస్తుంటారని ఆ సందర్భంలో వారికి ఏదైనా జరగరానిది జరిగితే వారిని నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అందుకు నేను ఒక మానవత దృక్పథంతో మనకోసం పనిచేస్తున్న విలేకరులకు నా సొంత ఖర్చులతో క్రియాశీలక సభ్యత్వం చేయించానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కొత్తపేట వీరేష్ పాల్గొన్నారు.

విద్యారంగానికి భారీగా కేటాయింపులు

ఉన్నత విద్యకు 3శాతం వడ్డీతో రుణాలు

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

విద్యాశాఖకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో భారీ కేటాయింపులు చేసింది. విద్య, ఉద్యోగ, స్కిల్ డెవలప్మెంట్ రంగాలకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేకంగా పథకాలు ప్రకటించింది. మొత్తంగా 5 స్కీమ్లు అమలు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మొత్తంగా రూ.2 లక్షల కోట్ల కేటాయింపులు చేసింది. ఉద్యోగాల కల్పనకు సంబంధించి మొత్తం మూడు పథకాలు అమలు చేస్తామని తెలిపారు. నైపుణ్య శిక్షణపైనా దృష్టి సారించనున్నట్టు ప్రకటించారు. విద్యారంగానికి తోడ్పాటునిచ్చేందుకు వీలుగా దేశీయంగా ఉన్నత విద్య అభ్యసించే వాళ్లకు రూ. 10 లక్షల వరకూ లోన్ ఇస్తామని కీలక విషయం వెల్లడించారు. ఏటా అర్హులైన 25 వేల మంది విద్యార్థులకు ఈ రుణం అందించేలా ప్రణాళికలు రచించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశీయ విద్యాసంస్థల్లో చదువుకునే వారికి మాత్రమే ఈ స్కీమ్ వర్తించనుంది. ఏటా లక్ష మంది విద్యార్థులకు 3శాతం వడ్డీతో రూ. 10 లక్షల రుణం అందిస్తామని స్పష్టం చేశారు నిర్మలా సీతారామన్. మహిళలపైనా ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. మోడల్ స్కిల్ లోన్ స్కీమ్ ద్వారా రూ.7.5 లక్షల వరకూ లోన్ ఇచ్చేలా భరోసా కల్పిస్తామని కేంద్రం ప్రకటించింది. ఏటా ఈ పథకం ద్వారా 25 వేల మందిలి లబ్ధి చేకూరుస్తామని వెల్లడించింది.

అధైర్య పడొద్దు- అండగా ఉంటా

ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానం

మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

చెన్నూరు, జూలై 23 (పీపుల్స్ మోటివేషన్):-

కార్యకర్తలు, నాయకులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యులేనని అందరికీ అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, ఆయన మంగళవారం చెన్నూరు లోని మైనార్టీ నాయకులు అబ్దుల్ రబ్ నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం ఆయన పాల్గొనడం జరిగింది , ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కక్ష సాధింపుకు పాల్పడడమే కాకుండా, రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే లక్ష్యంగా ఆస్తి నష్టం తోపాటు ప్రాణాలు సైతం తీస్తున్నారని అధికారం శాశ్వతం కాదని, కక్ష సాధింపు మానుకొని అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన టిడిపి తీరుపై మండిపడ్డారు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఏదైనా సమస్య వచ్చిందంటే తక్షణమే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని, మనోధైర్యం కోల్పోవద్దని ఆయన కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, నాయకులు కార్యకర్తలు అందరూ కలసి సమన్వయంగా ఏ సమస్యనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చెన్నూరు టౌన్, అలాగే మండల కార్యకర్తలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రతి సమస్యను ఆయన సావధానంగా విని, ప్రతి కార్యకర్త సమస్యకు పరిష్కార మార్గం అయ్యేవిధంగా ఆయన వారితో సంభాషించడం జరిగింది, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలను పలకరించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, ఆయన కార్యకర్తలకు, నాయకులకు నేనున్నాను అంటూ భరోసా ఇవ్వడంతో, కార్యకర్తలు నాయకులు ఆయనకు తమ సమస్యలను చెప్పుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్, ముదిరెడ్డి రవిరెడ్డి, ఎర్ర సాని మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మైనార్టీ నాయకులు, అన్వర్ భాష, అబ్దుల్ రబ్, వారిస్, మునీర్ అహ్మద్, జుమన్, హఫ్రత్, సాదిక్ అలీ, వైయస్సార్ సిపి మహిళా నాయకురాలు భాగ్యమ్మ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పిస్తున్న ఉపాధ్యాయులు

శృంగవరపుకోట : ఒరిస్సా రాష్ట్రం కుందలి గ్రామానికి చెందిన బండి సునీల్ కుటుంబం గతంలో కొత్తవలస మండలం కంటకాపల్లికి వలస వచ్చి స్థిరపడ్డారు. కాగా సునీల్ కుమారుడు ప్రిన్స్ తల్లిదండ్రుల అవగాహన లేమితో బయట తిరుగుతున్నాడని స్థానికుల సమాచారం మేరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ రామచంద్రరావు ప్రిన్స్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మంగళవారం బడిలో చేర్పించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అనాద స్త్రీ మూర్తికి అంతిమయాత్ర నిర్వహించిన మానవతా వాదులు

చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో హైస్కూలు దగ్గర కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చీపురుపల్లి వాసి అయిన గుర్తుతెలియని వ్యక్తి చనిపోయిందని సమాచారాన్ని పల్లిరెడ్డి శ్రీనివాసులనాయుడు, చీపురుపల్లి ఎస్ఐ. కె. కిరణ్ కుమార్ నాయుడు వారికి సమాచారం అందించగా వెంటనే ఆశయ సంస్థ అధ్యక్షుడు రమణ ఫోన్ చేసి అంత్యక్రియలు చేయమని ఆశయ సంస్థకు తెలిపారు. ప్రతి ఒక్కరిలో మానవత్వం కలిగి ఉండాలని కోరారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం | జులై | 24 | 2024

జనరల్ న్యూస్ 05

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

- ప్రజలు అభివృద్ధిని కోరి కూటమిని గెలిపించుకున్నారు
- గత ప్రభుత్వంలో వారి కబ్జాదారులు, గుండాలను కాపాడుకునేందుకే ఐదేళ్ల పాలన సరిపోయింది
- అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీస పాషా

ఓర్వకల్లు, జులై 23 (పీపుల్స్ మోటివేషన్):-

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీస పాషా అన్నారు. మంగళవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గత జగన్ ప్రభుత్వంలో చాలావరకు మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని, అందుకే ప్రజలు మార్పును కోరుకుని కూటమిని గెలిపించారన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం 50 రోజుల్లోనే మొదలుపెట్టి ప్రజల నమ్మకం, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడం మాజీ సీఎం జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అందుకే జగన్ ఢిల్లీ వెళ్లి కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని చెప్పేందుకు ధర్నా చేపడుతున్నారన్నారు. అయితే జగన్ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో ఇప్పుడు ప్రజలు లేరన్నారు. ఒక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా తాను బాధితులను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్తే గత ప్రభుత్వంలో చట్టం, పోలీసు వ్యవస్థ ఎలా ప్రవర్తించేదో, ప్రస్తుత ప్రభుత్వంలో ఎలా సహకరిస్తోందో ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ విషయంలో జరిగిన సంఘటన, వాలంటరీలు ఇళ్ల వద్దకు వెళ్లి మహిళలను వేధించడం, అలాగే తన అక్కను వేధిస్తున్నారని అడిగినందుకు తమ్ముడిపై పెట్రోల్ పోసి నిప్పంటించడం వంటి సంఘటనలను బయటకు రాకుండా చేశారన్నారు. అదేవిధంగా సంధ్యాలలో సలాం భాష కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు మర్చిపోలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఇతర జిల్లాల్లో మహిళలను, మైనర్ బాలికలను నడిరోడ్డుపై దారుణంగా నరికి చంపిన దుర్మార్గులను గత ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనంతా కబ్జాదారులు, గూండాలు, అత్యాచారాలు, హత్యలు చేసిన నిందితులను కాపాడుకునేందుకే సరిపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అరాచకాలు జరిగినప్పుడు ఒక ముఖ్యమంత్రిగా జగన్ ప్రజల మధ్యకు ఏనాడూ వచ్చింది లేదన్నారు. విద్య, వైద్య వ్యవస్థలు, వ్యాపార రంగాలు అల్లకల్లోలం చెంది పేద, మధ్యతరగతి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం మాదిరి ప్రతి కార్య చర్యలకు పాల్పడకుండా కేవలం రాష్ట్ర ప్రజల అభివృద్ధి పైనే దృష్టి పెట్టారన్నారు. చంద్రబాబు రాజకీయ అనుభవం భవిష్యత్తు తరానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మహిళలు, బాలికలపై జరిగిన అరాచకాలను దృష్టిలో పెట్టుకుని వారి సంక్షేమం కోసం మరిన్ని నూతన చట్టాలను తీసుకురావాలని ఆమె ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా మాజీ సీఎం జగన్ తన తప్పిదాలను అర్థం చేసుకొని మంచి సుపరిపాలనను సమర్థించాలని కోరారు.

నియంతల పాలనకు లోక్‌పాల్‌తోనే చెక్ !

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలో తప్పులను కప్పి పుచ్చుకునే తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. పేదవాడికి ఓ డబుల్ ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయారు. కొంత వ్యవధి తేడాల ఇద్దరూ విపక్షం లోకి వచ్చారు. ఇప్పుడు కూడా ఈ ఇద్దరి మనస్తత్వం, కార్యక్రమాలు ఒకేరీతిన ఉన్నాయి. మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసినానాయాగీ చేస్తున్నారు. ఎపిలో జగన్ అక్కడంతా అక్రమాలు, అహింస రాజ్యమేలుతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. 40 రోజుల్లోనే ఏదో జరిగినట్లు నల్లగుడ్డలు కప్పుకుని మొక్కుబడిగా అసెంబ్లీకి రావడం,పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించ డం కూడా జరిగిపోయాయి. తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా ఓ రాయి విసిరారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో అటు కెసిఆర్, ఇటు జగన్ ఇద్దరూ విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లు నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మ విమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. ఇప్పుడు ఘోర పరాజయం పాలయ్యాక కూడా గుణపాఠం నేర్చుకోకుండా నోటికి పని చెబుతున్నారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ ఢిల్లీలో ధర్నాకు దిగడానికి వెళ్లారు. పల్నాడులో జరిగిన ఓ వ్యక్తిగత హత్యను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చేస్తున్న ప్రయత్నంతో ప్రజల్లో భంగపడ్డారు. ఈ హత్యపై గగ్గోలు పెడుతున్న జగన్ సొంత చిన్నాన్న హత్యను పట్టించుకోవడం లేదు. విచారణకు అడుగడు గునా అడ్డు పడ్డారు. వివేకానంద రెడ్డిని హత్య చేయించిన వారిని ముఖ్యమంత్రిగా జగన్ రక్షించారని ప్రజలు నమ్ముతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. అందుకే ఆయన సొంత జిల్లా కడపలో కూడా మూడే స్థానాలు వచ్చాయి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు కూడా చావుతప్పి కన్ను లొట్టబోయిన చందంగా ఆరేడు వేల స్వల్ప మెజారిటీ తో గెలిచారు. ఇంత జరిగినా జగన్ వైఖరిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. రాజకీయం గా వేసిన తప్పటడుగులను సరిచేసుకోవాలన్న ధ్యాస కానరావడం లేదు. ఇది కెసిఆర్ విషయంలోనూ వర్తిస్తుంది. చేసిన తప్పులను పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ సభా కార్యక్రమాల్లో పాల్గొనకుండా నియంతలా వ్యవహరి స్తున్నారు. సభకు హాజరయ్యే విషయంలో కెసిఆర్, జగన్‌ల తీరు ఒకేలా ఉంది. తాము ఇద్దరమూ శాశ్వతంగా అధికారంలో ఉంటామని కలలు కన్నారు. అందుకే ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ప్రజల ధనంతో విలాసాలు అనుభవించారు. సమాజంలో కల్లోదురుగా హత్యలు చేసిన, చేయించిన ఘటనలు చూశాం. ప్రభుత్వ వ్యతిరేకత ఆధారంగా నే ఇటీవలి కాలంలో ప్రజలు తీర్పు ఇస్తున్నారనడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనంగ ఆచూడాలి. అలాగే ఏకపక్షంగా వెళ్లిన మోడీకి కూడా ఓటమి ఎలా ఉంటుందో రుచి చూపారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. చేసిన తప్పులకు పడే శిక్షలకు సిద్ధంగా ఉండాలి. అధికారంలో ఉండగా చేసిన తప్పులకు శిక్షలు పడాలి. అవి త్వరగా నిర్ధారణ కావాలి. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. వ్యవస్థను గాడిలో పెట్టుకోగలం.

జగన్ ఢిల్లీ టూర్ వెనక రాజకీయ కోణం

జాతీయ స్థాయిలో నిలబడేందుకు యత్నం
ఊతకర్ర కోసం విపక్షాల వైపు చూపు

అమరావతి,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ఇంతకాలం ఎపిలో అరాచకాలు జరిగినా పట్టించుకోని జగన్, ఇప్పుడు పల్నాడులో ఓ హత్యతో ఢిల్లీలో తన గళం వినిపించాలని బయలుదేరారు. అయితే ఇందులో ఆయన తన రాజకీయ భవిష్యత్‌ను కూడా వెతుక్కుంటున్నారని అర్థం అవుతోంది. ఉన్న 11 సీట్లతో ఎపిలో ఇప్పటి కిప్పుడు చేసేదేమీ లేదు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను అధిగమించడం కూడా ఇప్పట్లో కష్టమే ఈ క్రమంలో జాతీయ రాజకీయాల్లో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే వైసీపీ అధినేత జగగన్ ఇప్పుడు జాతీయ స్థాయిలో తనకు అండగా నిలబడే ఓ పార్టీ కోసం చూసుకుంటున్నారు. ఇప్పటి వరకూ ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు బీజేపీ టీడీపీ, జనసేనలతో కలిసిపోవడంతో తనను ఇబ్బంది పెడుతుందని తెలుసు. వివిధ కేసుల విషయంలో టిడిపి వదలబోదు. వచ్చే కొద్ది రోజుల్లో జగన్ పై కేసుల విచారణ ఊపందుకోవడం.. వివేకా హత్య కేసులోనూ కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే తనపై కొత్త విచారణలు జరిగే అవకాశం ఉందని కూడా అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ పార్టీ అండ తనకు అవసరమని నమ్ముతున్నగా చెబుతున్నారు. ఇంతకాలం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసుల్లో బెయిల్ ఉంటుందో కూడా తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఢిల్లీ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వైసీపీ ప్రత్యేకహోదా కావాలని అడిగిందని జైరాం రమేష్ ప్రచారం చేశారు. హోదా కోసం వైసీపీ ప్రయత్నిస్తోందని చెప్పేందుకు ప్రయత్నించారు. వైసీపీకి ఆయన పబ్లిసిటీ చేసి పెట్టారు. మరో వైపు గతంలో రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ రాజ్యసభలో ప్రసంగించే విజయసాయిరెడ్డి ఇప్పుడు పల్లెత్తు మాట అనడం లేదు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం లేదు.. ఏపీలో షర్మిలను కాంగ్రెస్‌తో కలపకుండా.. ఆమె చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని ఆరోపిస్తున్నారు. ఇక్కడే అసలు రాజకీయం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జగన్ ఢిల్లీ పర్యటనకు ఎంచుకున్న అంశం జాతీయ రాజకీయాలకు సంబంధం లేనిది కానీ మోదీని కలుస్తానని జగన్ చెబుతున్నారు. కానీ తమ ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యపై కలుస్తానంటే మోదీ సమయం ఇవ్వడం కుదరదు. రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు ఇచ్చే అవకాశం ఉంది. జగన్ పై సీబీఐ కేసుల్లో విచారణలకు సమయం దగ్గర పడింది. వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేస్తే.. ఆయన పేరు కూడా బయటకు వచ్చింది. తాజాగా ఇసుక, మద్యం స్కామ్‌ల్లో ఈడీ, సీబీఐ విచారణలకు రంగం సిద్ధమయిందని చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మొత్తం అవినీతిని బయట పెట్టి సీబీఐ, ఈడీకి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ కారణంగానే జగన్ తొందరపడుతున్నారని అంటున్నారు. ఢిల్లీలో కలసి వచ్చే పార్టీలని కలుపుకోవాలని జగన్ తన పార్టీ ఎంపీలకు చెప్పారు. జగన్ కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుంది. బీఆర్ఎస్ ను పక్కన పెడితే జాతీయ స్థాయిలో వైసీపీ దగ్గరకు వచ్చి మద్దతు పలికేవారు లేరు. జాతీయ రాజకీయాలకు జగన్ చాలా దూరంగా ఉంటూ వచ్చారు. ఈ కారణంగా ఆయనకు ఢిల్లీలో మిత్రులు లేరు. కానీ కలసి వచ్చే పార్టీల మద్దతు కోరుతామని అంటున్నారు. బహుశా ఇండియా కూటమిలోని పార్టీలే అని ఎక్కువమంది నమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరైనా ప్రతినిధి వచ్చి జగన్‌కు మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. జగన్ కాంగ్రెస్ కు దగ్గర అయితే ఎక్కువగా నష్టపోయేది షర్మిలనే. అసలు ఏపీలో రాజకీయ హింస లేదని వారి పార్టీ నేతలే చంపుకున్నారని ఆమె తేల్చేశారు. జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో చేయబోయే ధర్నాకు ఇండియా కూటమిపార్టీలు వచ్చి మద్దతిస్తే రాజకీయం సమూలంగా మారినట్లే అనుకోవచ్చు. బీజేపీకి ఆయన ఎదురెళ్లాలని డిసైడయ్యారని భావించవచ్చు. ఆ తర్వాతా ఆయన క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొనే అవకాశం ఉన్నా..తనకు సపోర్టుగా ఇతర పార్టీలు ఉంటాయని జగన్ ధైర్యంగా ఉన్నారని చెబుతున్నారు. మొత్తంగా జగన్ రాజకీయం ఇప్పుడు ఏదో వైపునకు మొగ్గాల్సిన పరిస్థితికి వచ్చిందని అనుకోవచ్చు. బిజెపితో కలవడానికి అవకాశం ఎలాగూ లేదు కనుక ..కొంత బలంగా ఉన్న విపక్ష కాంగ్రెస్‌తో కలవడం అనివార్యం కావచ్చు.

ఆర్థిక ఇబ్బందులతో ఎపి సతమతం

బడ్జెట్ ప్రవేశ పెట్టలేని దుస్థితిలో రాష్ట్రం
పదేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
అప్పులతో కుదేలైన రాష్ట్ర ప్రగతి
వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు
అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో సిఎం

అమరావతి,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు నెలలు సమయం తీసుకుని బడ్జెట్ పెట్టాలనుకున్నామని అన్నారు. వికసిత్ భారత్ 2047తో ప్రపంచంలోనే తొలి రెండు స్థానాల్లో ఇండియా నిలుస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తోందని తెలిపారు. విజన్ 2020 తయారుచేశాక అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అద్భుత మెజార్టీతో ప్రజలు గెలిపించారని చెప్పారు. ఎన్నికల ఫలితాలు ప్రజా చైతన్యానికి నిదర్శనమన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి 57 శాతం ఓట్లు పడ్డాయని తెలిపారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఫలితం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. ఏపీ అసెంబ్లీలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగానికి చంద్రబాబు ధన్యవాద తీర్మానం చేశారు. పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఏపీ ఏర్పాటు చేశారని అన్నారు. ఐదేళ్లూ మూడు రాజధానుల పేరుతో వైసీపీ నెట్టుకొచ్చిందని విమర్శించారు. మాజీ సీఎం జగన్ రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినా రాజధాని లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు జాతి అంటే గతంలో మద్రాస్ అనేవారని, తెలుగు జాతి గౌరవాన్ని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పెంచారని కొనియాడారు. తెలుగు వారంటే ఆంధ్రప్రదేశ్ అనేలా ఎన్టీఆర్ చేశారని గుర్తుచేశారు. నాడు ఐటీకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని వివరించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆర్థిక సవరణలతో దేశంలో పెనుమార్పులు వచ్చాయని కొనియాడారు. భాగస్వామ్యంతో దేశంలో బ్రహ్మాండమైన అభివృద్ధి పనులు చేశారన్నారు. కూటమి విజయం వెనుక అందరి కృషి ఉంది. గత ఐదేళ్లు చాలా ఇబ్బందులు పడ్డాం. జైలుకు వచ్చి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నన్ను పరామర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పవన్ ముందుకొచ్చారు. ఇద్దరం కలిసిన తర్వాత బీజేపీ మాతో చేతులు కలిపింది. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడిగా పోటీచేశాం. మళ్లీ మంచిరోజులు ప్రారంభ మయ్యాయని ప్రజలు భావించారు. మూడు పార్టీలు కలిశాక ఎవరూ ఊహించని ఫలితాలు వచ్చాయి. ఏపీని మళ్లీ అభివృద్ధి చేసేవరకు కలిసిపనిచేస్తాం. రాష్ట్ర చరిత్రలో గత ఐదేళ్లు చీకటి రోజులు. ఎక్కడా భూములు, ఆస్తులను వదల్లేదు. మెడపై కత్తిపెట్టి తమ పేరుపై భూములు రాయించుకున్నారు. దౌర్జన్యాలు, విధ్వంసాలు, కబ్జాలు, దాడులు, కేసులు ఎన్నో చూశాం. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ విధ్వంసం. అహంకారంతో జగన్ విర్రవీగారు. అసమర్థతతో వ్యవస్థలను జగన్ నాశనం చేశారు. మంచి రాష్ట్రాన్నిజగన్ సర్వనాశనం చేశారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు అయిందని.. నేటికి రాజధాని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తెలుగు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్లు మూడు రాజధానులంటూ గత వైసీపీ ప్రభుత్వం నెట్టుకొచ్చిందన్నారు. వికసిత భారత్ వైపు భారత్ అడుగులు వేస్తుందన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే తొలి స్థానం లేదా రెండో స్థానంలో ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

బిఆర్ఎస్ ఎంపిలు బిజెపిలో చేరడం ఖాయమేనా?

మరోమారు ఊపందుకున్న ప్రచారం

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. వీరిపై స్పీకర్‌కు, గవర్నర్‌కు ఫిర్యాదు చేసినా లాభం కనిపించడం లేదు. గతంలో టిఆర్ఎస్ చేసిన పనినే ఇప్పుడుఉ కాంగ్రెస్ చేస్తోంది. గతంలో మల్లు భట్టి విక్రమార్కకు విపక్షహోదా లేకుండా చేసి, కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇదే నీతిని ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఈ క్రమంలో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో తగులుతున్న షాక్‌లతో కారు పార్టీ కోలుకోలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్‌లోకి ఇప్పటికే పదిమంది ఎమ్మెల్యేలు జంప్ అవ్వగా.. మరికొందరు క్యూలో ఉన్నారు. ఇక ఒకేసారి ఇంతమంది ఎమ్మెల్సీలు కారు దిగిపోవడం బీఆర్ఎస్‌కు ఊహించని పరిణామం. ఇవన్నీ ఒకఎత్తయితే.. మరి కొందరు ఎమ్మెల్యేలు ఒకట్రెండు రోజుల్లో గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతారని సమాచారం. పార్టీని ఏదో ఒకటి చేసి గాడిన పెట్టాలని అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అనుకున్న ప్రతిసారీ వరుస ఎదురుదెబ్బలే తగులుతుండటం గమనార్హం. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను చేర్చుకునే పనిలో ఉంటే అటు కేంద్రంలోని బీజేపీ కూడా ఇదే పనిలో పడింది. రాజ్యసభలో బిజెపికి పెద్దగా బలం లేదు. ఈ క్రమంలో లోక్‌సభ ఎంపీలు లేకపోవడంతో ఉన్న రాజ్యసభ సభ్యులను చేర్చుకునే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో బీజేపీలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం చేయడానికి రంగం సిద్ధమైందని తెలియవచ్చింది. కమలం గూటికి నలుగురు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు చేరుతున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఒకట్రెండు రోజుల్లో ఈ విలీన పక్రియ ఉంటుందని అంటున్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ఒక్కటంటే ఒక్క స్థానం కూడా లేదు. విలీనంపై ఢిల్లీలో బీజేపీ పెద్దలతో బీఆర్ఎస్ కీలక నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు ఇటీవల ఒప్పందం చేసుకున్నట్లు బీఆర్ఎస్‌లో చర్చ జరుగు తోంది. ఒకట్రెండు రోజుల్లో విలీనం జరుగుతుందని సమాచారం. ఈ విలీనం తర్వాత ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో పార్థసారథి రెడ్డి, దామోదర్‌రావు, సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు ఎంపీలుగా ఉన్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి కేవలం ఇద్దరు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు మాత్రమే రాజ్యసభ ఎంపీలుగా ఉన్నారు. దీంతో బీఆర్ఎస్ ఎంపీలను చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నట్లు ముందే పసిగట్టిన బీఆర్ఎస్.. తమ ఎంపీలను కాంగ్రెస్‌లో చేరకుండా హైకమాండ్ ఎత్తుగడ వేసిందని తెలుస్తోంది. ఇదే జరిగితే బీఆర్ఎస్ బలం పార్లమెంటులో జీరో కానుంది. అయితే ఎంపిలను కాంగ్రెస్‌లోకి వెళ్లకుండా బిజెపిలోకి పంపడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలో ప్రాతినిధ్యం లేకపోయినా ఫర్వాలేదన్న ఆలోచనలో బిఆర్ఎస్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. కవిత కేసును ముగించాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

బుధవారం | జులై | 24 | 2024

06 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

సభలో సంతాప సిఎం రేవంత్ సంతాప తీర్మానం
ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన
కెటిఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని సీఎం రేవంత్ చెప్పారు. ఏడాది వ్యవధిలోనే తండ్రికుమార్తెలు మృతిచెందడం చాలా బాధాకరమని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపంగా శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ఆయన మాట్లాడారు. సాయన్న మరణించిన తర్వాత ఆ కుటుంబానికి అండగా ఉంటామని అప్పటి సీఎం కేసీఆర్ సభలో హామీ ఇచ్చారు. దాని ప్రకారం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమార్తె లాస్య నందితకు అవకాశం కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో సాయన్న కలిసి ఉండేవారు. తండ్రి ఆశీస్సులు, పార్టీ అండతో నందిత భ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో లాస్య నందిత తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. అక్కడికి కొద్దిరోజులకే ఓఆర్ఆర్‌పై రోడ్డుప్రమాదంలో చనిపోయారు. వరుసగా పగబట్టినట్లే ఈ ఘటనలు జరిగాయి. మంచి వ్యక్తిత్వం, విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ప్రజలకు ఎంతో సేవ చేస్తారని భావించాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన సుపరిచితుడు. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మన నుంచి దూరం కావడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన లాస్య నందిత మృతి చెందడం బాధాకరం. తన తండ్రి సాయన్న ఆశయాలు నెరవేర్చాలని లాస్య నందిత రాజకీయరంగ ప్రవేశం చేశారు. లాస్యనందిత ప్రజా సేవ చేయాలనే ఆత్రుతతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మనం నుంచి దూరమైంది. అతి చిన్న వయసులో శాసనసభలో అడుగుపెట్టిన నందితకు పెద్దలంటే ఎంతో గౌరవం ఉండేది. నిజంగా హడావిడిగా ఉంటూ సందడి చేసేది ఆమె. నందిత మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతలు దివంగత నేత, కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య కూడాచనిపోవడం చాలా బాధాకరం అన్ని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను బుధవారానికి వాయిదా వేసారు.

గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాళి

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై తెలంగాణ, జోహర్ తెలంగాణ అమరవీరులకు జోహర్.. జోహర్.. అంటూ నినదించారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గన్ పార్కు నుంచి అసెంబ్లీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం దరూ నడుచుకుంటూ వెళ్లారు.అమరవీరులకు నివాళులర్పించిన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ముఠా గోపాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానంద్ గౌడ్, కాలేరు వెంకటేశ్, గంగుల కమలాకర్, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్ జాదవ్, మల్లారెడ్డి, చింతా ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

విషాదాంతం అయిన ఎంపిడివో అదృశ్యం

విజయవాడ ఏలూరు కాలువలో మృతదేహం లభ్యం

విజయవాడ,జూలై23(పీపుల్స్ మోటివేషన్) :

నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంత మైంది. ఆయన మృతదేహాన్ని విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్యమై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాల్వలో దూకారు. దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్‌కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోమీటర్ దూరంలోనే లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.గత కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండల వెంకట వెంకటరమణ మృతదేహాన్ని మంగళవారం ఉదయం ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది. ఏలూరు కాల్వలో తూటికాడ మధ్య ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని వెంకటరమణ మృతదేహంగా పోలీసులు నిర్ధారించారు. దీంతో ఎస్డీఆర్ఎఫ్ బృందం గుర్తించింది.

సివిల్ వివాదాలకు దూరంగా ఉండండి

పోలీసులుకు రాచకొండ కమిషనర్ సూచన

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో నిర్వహించిన డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ల ప్రత్యేక సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడారు. నేరాల నియంత్రణ, నేరస్థులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని, సీసీటీవీ ఫుటేజీలను వినియోగించుకోవాలన్నారు. పాత నేరస్థుల కదలికపై నిఘా ఉంచాలని, స్టేషన్‌కొచ్చే వారితో మర్యాదతో మసలుకోవాలని హితవుపలికారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా ఉండాలని.. డ్రగ్స్ సరఫరా, విక్రయంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. డీసీపీలు రాజేంద్ర, ప్రవీణ్ కుమార్, కరుణాకర్, అరవింద్ బాబు, సునీతారెడ్డి, ఉషా విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

బస్సులు, లారీలు, రైళ్ల ద్వారా నగరానికి మత్తు పదార్థాలు తరలించి విక్రయిస్తున్న ఇద్దరిని ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ, జవహర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఎస్‌వోటీ డీసీపీ మురళీధర్‌తో కలిసి కేసు వివరాలను సీపీ వెల్లడించారు. రాజస్థాన్ జోధ్‌పూర్‌కు చెందిన పెయింటర్ ఓమా రామ్ అలియాస్ ఓం ప్రకాష్ (35) నల్లమందు, పాపిస్టా పౌడర్ విక్రయించేవాడు. అదే రాష్ట్రానికి చెందిన సన్వాలరామ్ (33) చందానగర్‌లో ఉంటూ రోలింగ్ షట్టర్ల కార్మికుడిగా పనిచేస్తున్నాడు,. ఇద్దరూ కలిసి సులభంగా డబ్బులు సంపాదించే లక్ష్యంతో డ్రగ్స్ వ్యాపారి వికాస్ అలియాస్ ముఖేష్ నుంచి పాపిస్టా పౌడర్, ఎండీఎంఏ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. నిఘా ఉంచిన పోలీసులు.. జవహర్‌నగర్ పరిధిలోని తిమ్మాయిపల్లి శివారులో డ్రగ్స్ తరలిస్తుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 40 కిలోల పాపిస్టా పౌడర్ (గసగసాల పొడి), 10 గ్రాముల ఎండీఎంఏ, 3 మొబైల్ ఫోన్లు, రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన సరఫరాదారుడు వికాస్ పరారీలో ఉన్నాడు

ప్రైవేట్ హాస్టల్‌లో గంజాయి స్వాధీనం

ఆరుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల విచారణ

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో చాలా చోట్ల మాదకద్రవ్యలకు సంబంధించిన అనేక విషయాలను మనం చూస్తూనే ఉన్నాము. ఇకపోతే ఈ మధ్యకాలంలో మత్తు పదార్థాలను కొందరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తూ వారి జీవితాలను సూన్యంలోకి నెట్టేస్తున్నారు. నగరంలో దాదాపు 100కు పైగా ప్రైవేట్ హాస్టల్స్ కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. టీ స్టాల్ వద్ద గంజాయి అమ్ముతున్నట్లుగా మాకు తెలిసిందని ఏసిపి కెవిపి రాజు తెలిపారు. ఇప్పటికే ప్రైవేట్ హాస్టల్లో రైడ్ చేశామని., గల్లికొక్కటిగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ హాస్టల్లో ఇలాంటి కార్యక్రమాలు సాగుతున్నట్లు ఆయన అన్నారు. ఇకపోతే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రవేట్ హాస్టల్ లో విద్యార్థుల వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న 6 మంది విద్యార్థులను పట్టుకొని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. చిన్న చిన్న ప్యాకెట్లు చేసి విక్రయిస్తున్న టీ షాప్ యజమానులకు ఇది ఎక్కడ నుండి వస్తుందని త్వరలో గుర్తిస్తామని ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

తృటిలో తప్పిన ముప్పు

కాకినాడ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ప్రైవేటు స్కూల్ బస్సును వెనుక నుండి లారీ డీ కొట్టగా బస్సు వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి దిగువన పాత రిజిస్టర్ ఆఫీస్ సెంటర్లో స్కూల్ పిల్లలను ఎక్కించుకుంటున్న సందర్భంగా ఈ ఘటన జరిగింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పిల్లలను వేరొక బస్సులో తరలించారు. పెద్దాపురం నుండి కాకినాడ వెళుతున్న స్కూల్ బస్సు పాత రిజిస్ట్రార్ కార్యాలయం సెంటర్ లో ఆగి విద్యార్థులను ఎక్కించు కుంటుండగా తెలంగాణ రాష్ట్ర గజ్వేల్ నుండి బియ్యం లోడుతో కాకినాడ పోర్టు కు వెళుతున్న లారీ ఆగివున్న స్కూల్ బస్సును వెనుకనుంచి ఢీ కొట్టింది. దానితో బస్సు వెనుకన ఉన్న అద్దాలు పగిలి బస్సు పాక్షికంగా దెబ్బతింది. బస్సులో ఇరవై మంది విద్యార్థులుండగా అదృష్టవశాత్తు వారికి ఎలాంటి గాయాలు కాలేదు. కాగా ఈ ప్రమాదానికి కారణమైన లారీని పోలీసులు అదుపులోనికి తీసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

గద్వాల జిల్లాలో నేతన్న ఆత్మహత్య

జోగులాంబ గద్వాల,జూలై23(పీపుల్స్ మోటివేషన్): తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను, నేతన్నలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేస్తుండటంతో ఉపాధి లేక నేతన్నలు ఉరితాళ్లను ఆశ్రయిస్తున్నారు. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో కాకే పరమేష్ (52) అనే చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధతో మనస్తాపానికి గురై ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్ధాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగం లో మరణమృదంగం మోగుతోందని నేతన్నలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే వర్క్ ఆర్డర్లు నిలిపివేయడం, చేనేత కార్మికులకు ఎలాంటి ప్రోత్సాహం అందించకపోవడంతో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమగ్గాలు నడుపుతూ కుటుంబాన్ని పోషించు కునేవారు చేతిలో పనుల్లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడాల్సి వస్తున్నదని, కాంగ్రెస్ సర్కారు పరిపాల నా వైఫల్యం వల్లే ఈ సమస్యలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీరాంసాగర్‌కు జలకళ

భారీగా వచ్చి చేరుతున్న వరదనీరు

నిజాబాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్): శ్రీరాంసాగర్ జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భారీ వరద పోటెత్తింది. ఎగువ నుంచి 21,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా ఔట్ ఎ÷-లో 532క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1069.50 అడుగులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం.90.31 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 22.436 టీఎంసీలుగా ఉంది. అలాగే కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద స్వల్పంగా మొదలైందని అధికారులు తెలిపారు. ఇన్ ఎ÷-లో 715 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నది. 17 టీఎంసీల నీటి సామర్థ్యానికి ప్రస్తుతం మూడు టీఎంసీలుగా ఉంది. ఇక శ్రీశైలం జలాశయానికి 1,73,504 క్యూసెక్కుల వరద వస్తున్నది. 1,21,171 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 255 మీటర్ల వద్ద నీటిమట్టం ఉండగా, 58.59 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

విపక్షనేత కెసిఆర్‌కు ఛాంబర్

స్పీకర్ తీరుపై కెటిఆర్ అసహనం

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కేటాయించిన ఛాంబర్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సమావేశాల సందర్భంగా ఇన్నర్ లాబీలోని ఎల్‌వోపీ కార్యాలయాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తొలగించిన విషయం తెలిసిందే. ఔటర్ లాబీలో ఎల్‌వోపీకి ఛాంబర్ ఏర్పాటు చేశారు. రెండు రూమ్‌లు కలిపి ఒకే రూంగా అసెంబ్లీ సిబ్బంది మార్చేశారు. అయితే రూం మధ్యలో టాయిలెట్ పెట్టి వాడుకోవడానికి అనుకూలంగా లేకుండా చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ అంశాన్ని బీఏసీలో లేవనెత్తాలని మాజీ మంత్రి హరీష్‌రావుకు కేటీఆర్ సూచించారు. స్పీకర్‌ను కలిసి అభ్యంతరం వ్యక్తం చేయాలని కేటీఆర్ నిర్ణయించారు

దొంగ పారిపోయిన ఘటన

ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

సూర్యాపేట,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

సూర్యాపేటజిల్లా గడేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాసులను సస్పెండ్ చేశారు. ఇటీవల గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో బ్యాటరీల దొంగతనం చేస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్లో ఉంచగా అతను పోలీసుల కన్నుగప్పి పారిపోయాడు. రెండు రోజులు అనంతరం అతను పోలీసులకు దొరికాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, దొంగ పోలీస్ స్టేషన్ నుంచి పరారైన సమయంలో డ్యూటీలో ఉన్న వాచ్ కానిస్టేబుల్‌తో పాటు ఇతరులను హెడ్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం | జులై | 24 | 2024

బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా
విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ
నిరూపించుకోవాలి
బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్‌ఆర్‌ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు. బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరు ద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్రంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు.

నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే

కేవలం 155మంది మాత్రమే లబ్ధి పొందారు
మళ్లీ పరీక్ష నిర్వహించడం కుదరదు
దీనిపై సిబిఐ విచారణ సాగుతోంది
సుప్రీం చీఫ్ జస్టిస్ట్ వైవి చంద్రచూడ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది విద్యార్థులు లీక్ వల్ల లబ్ధిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధారణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండేతో పాటు మరి కొందరు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది.

కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ
బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగురు ఎమ్మెల్యేల డుమ్మా
మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.

గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం

10లక్షల కోట్లతో కోటిమందికి ప్రయోజనం
ముద్రా రుణాల పరిమితిని పెంచుతూ నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే పట్టణ పేదలు, మధ్యతరగతి జీవులకు బడ్జెట్ 2024-25లో కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0' పథకం కింద ఏకంగా కోటి మందికి గృహ రుణాలు ఇవ్వనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడితో 1 కోటి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ప్రయోజనాన్ని అందించనున్నట్లు వివరించారు. పట్టణ ప్రజల గృహ అవసరాలను గుర్తించామని, ఈ మేరకు అర్బన్ హౌసింగ్ ద్వారా సమస్యను పరిష్కరించనున్నట్లు వివరించారు. ఈ పథకం కింద రానున్న ఐదు సంవత్సరాల్లో మరో రూ. 2.2 లక్షల కోట్లు కేంద్ర సాయం అందుతుందని ఆమె చెప్పారు. మరోవైపు ముద్ర పథకం కింద రుణ పరిమితిని కూడా పెంచుతున్నట్లు సీతారామన్ ప్రకటించారు. అంతేకాకుండా చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలు మరింత సులభంగా ఆర్థిక సాయాన్ని పొందేలా మార్గదర్శకాలు రూపొందిస్తామని సీతారామన్ స్పష్టం చేశారు. తద్వారా కొత్త వ్యాపారాలను ప్రారంభించేందుకు లేదా విస్తరించేందుకు వీలు కల్పిస్తామని, ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు కేంద్రం దోహదపడుతుందని సీతారామన్ వివరించారు. కాగా రికార్డు స్థాయిలో సీతారామన్ వరసుగా ఏడవసారి కేంద్ర బ్జడెట్ 2024-25ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.48.21 లక్షల కోట్లు బ్జడెట్‌ను ప్రకటించారు. మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు, పన్ను ఆధారిత ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు, ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని బ్జడెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇక అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ16 లక్షల కోట్లుగా లెక్కగట్టింది.

బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

భారీగా తగ్గిన బంగారం ధరలు
బడ్జెట్ ప్రకటనతో 4వేలు తగ్గిన బంగారం

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్) :

ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌లో బంగారం, వెండికి సంబంధించి కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బ్జడెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది. ఇది కూడా చదవండి: ఃబీటణఃబి 2024: ఐదు కిలోల ఉచిత రేషన్ గడువు పెంపు.. ఎందుకో తెలుసా? ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ఎ÷-లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు. బంగారం,వెండిపై కస్టమ్స్ సుంకం 6శాతానికి తగ్గించారు. ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.

31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ

25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి
బిఏసి సమావేశంలో సమావేశాల ఎజెండా ఖరారు

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. బుధవారం పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం. అలాగే జాబ్యాలెండర్‌పైనా కూడా చర్చ జరుగనుంది. బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల హాజరయ్యారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ ఇవాళ సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

ఎపి, బీహార్‌ల కోసమే బడ్జెట్ పెట్టారు
మండిపడ్డ కాంగ్రెస్ తెలంగాణ ఎంపిలు

న్యూఢిల్లీ,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణలు అన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... విభజన చట్టం గురించి చాలసార్లు ప్రస్తావించారు కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మినహా 9 జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా గుర్తించినప్పటికి తెలంగాణకు కేటాయింపులు లేవని.. ఈవిషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించడంలో తమకు అభ్యంతరం లేదు, కానీ తెలంగాణకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని చెప్పారు. పాలమూరు జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిచేయాలని సీఎం, మంత్రులు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్దిచెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల సాధనకు అందరూ ఎంపీలు కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఎంఐఎం ఎంపీలను కలిసి ఉమ్మడి పోరటాలపై చర్చిస్తామని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధనకు అలుపులేని పోరాటం చేస్తామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. తెలంగాణకు కేటాయింపుల్లో కేంద్రంలోని బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు వంశీకృష్ణ. తెలం గాణ ప్రజలకు బీజేపీ ఎంపీలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. బ్జడెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంగళవారం ప్రవేశపెట్టిన బ్జడెట్? పూర్తి పొలిటికల్ బ్జడెట్ అ న్నారు ఎంపీ వంశీకృష్ణ.బీజేపీకి మద్దతిస్తున్నందుకే ఆంధ్రప్రదేశ్,బీహార రాష్ట్రాలకు నిధులు వరద పారించారన్నారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిం దన్నారు. బడ్జెట్ లో యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పార్లమెంట్ లో కొట్లాడి తెలంగాణకు నిధులు తెస్తామన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

అసెంబ్లీ సమావేశాలు కుదించడం సరికాదు

తక్కువ రోజులు ఉన్నప్పుడు ముందే ప్లాన్ చేయాలి
బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,జూలై23(పీపుల్స్ మోటివేషన్):

అసెంబ్లీలో మాట్లాడాలంటే ఎందుకు జంకుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాల గొంతు వింటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాండ్స్ పై మూడు రోజులు మాత్రమే డిస్కషన్స్ పెట్టారు. 31 లోపు ద్రవ్య వనిమయ బిల్లు పాస్ కావాలంటే బడ్జెట్ సమావావేశాలు ముందు పెట్టాలని తెలీదా? అని ప్రశ్నించారు. మూడు, నాలుగు రోజులు బడ్జెట్ సెషన్ పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అందులో ఒకటి, రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, సాగు నీరు, ఉద్యోగాల ఖాళీలు, విద్యా రంగ సమస్యలు, ఇలా 18 రోజులు రోజుకి ఒక్క అంశం మీద చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పునాదుల మీద నడుస్తున్నదని విమర్శించారు. కాగా, ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన

People's Motivation

ఎన్టీఆర్ మంచి డ్యాన్సర్

కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు

ఎన్టీఆర్ అద్భుతమైన డ్యాన్సర్ అంటూ ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ప్రశంసలు కురిపించారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఎదురైన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ హీరోను కొనియాడారు. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడంపై ఆనందాన్ని వ్యక్తంచేశారు. 'దేవర'లోని ఓ గీతానికి నేను నృత్యరీతులు సమకూర్చా. అందులో క్లిష్టమైన స్టెప్పుల్లేవు. చాలా సింపుల్‌గా కంపోజ్ చేశా. ఎన్టీఆర్ స్వీట్ డ్యాన్స్ అదిరిపోతుంది. మీరంతా తప్పక ఎంజాయ్ చేస్తారు' అని అభిమానుల్లో ఆసక్తి రేకెత్తించారు. బాస్కో- సీజర్ ద్వయానికి సినీ అభిమానుల్లో విశేషమైన క్రేజ్ ఉండేది. 'జిందగీ నా మిలేగీ దొబారా'లోని సెనోరిటా పాటకుగానూ 2011లో ఈ ద్వయం జాతీయ అవార్డు అందుకుంది. తెలుగులో 'శ్రీమంతుడు', 'ధ్రువ' తదితర చిత్రాల్లోని పాటలకు కొరియోగ్రఫీ చేశారు. 2016 నుంచి వారిద్దరూ వేర్వేరుగా పని చేస్తున్నారు. ఓవైపు కొరియోగ్రాఫర్‌గా సాగుతూనే 'రాకెట్ గ్యాంగ్' చిత్రంతో దర్శకుడిగా మారారు బాస్కో. ఇటీవల విడుదలై నెట్టింట ట్రెండింగ్‌లో నిలిచిన 'తోబా తోబా' (బ్యాడ్ న్యూజ్) సాంగ్ బాస్కో కొరియోగ్రఫీ చేసిందే. చాలాకాలం తర్వాత తెలుగులో 'దేవర'కు వర్క్ చేశారు. త్వరలోనే ఆ పాట రిలీజ్ కానుంది. ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్‌ఇండియా చిత్రమిది. జాన్వీ కపూర్ హీరోయిన్. తొలి భాగం సెప్టెంబరు 27న ప్రేక్షకుల ముందుకురానుంది.

వరుస సినిమాలతో మీనాక్షి జోరు

మిస్ ఇండియా మీనాక్షి చౌదరి స్పీడ్ చూస్తుంటే.. వచ్చే ఏడాదికి టాప్ హీరోయిన్ అయి కూర్చునేలా ఉంది. ఆమె లైనప్ అలా ఉంది మరి. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుపెట్టిన ఈ అందాలభామ.. రెండో సినిమా 'హిట్ 2'తో హిట్ అందుకున్నది. అక్కడి నుంచి అవకాశాలు ఈ ముద్దుగుమ్మకి క్యూ కట్టాయి. తమిళ అగ్రహీరో విజయ్‌కు జోడీగా తాను నటించిన పాన్‌ఇండియా సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్‌కు జోడీగా నటించిన 'లక్కీభాస్కర్' సెప్టెంబర్ 7న విడుదల కానుంది. విశ్వక్‌సేన్‌తో జతకట్టిన 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 31న రానుంది. వెంకటేశ్, అనిల్ రావిపూడిల సినిమాలో కూడా మీనాక్షి చౌదరే కథానాయిక. వీటితోపాటు వరుణ్‌తేజ్ 'మట్కా'. ఈ లైనప్ గురించి మీనాక్షిని అడిగితే 'అంతా గాడ్ గ్రేస్. పైగా చేస్తున్నవన్నీ పాన్ ఇండియా సినిమాలే. ఓ వైపు ఆనందంగా.. మరోవైపు భయంగా ఉంది. అటు యంగ్‌స్టర్స్‌తోనూ, ఇటు సీనియర్ హీరోలతోనూ చేసే ఛాన్స్ బహుశా నాకే దక్కిందేమో..' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి.

పాత్రకు ప్రాధాన్యం ఉన్న పాత్రలనే చేస్తా: నటి అంజలి

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో అలరిస్తున్నారు నటి అంజలి. తాజాగా 'బహిష్కరణ' సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇందులోని ఇంటిమేట్ సీన్స్‌పై స్పందించారు. 'కెరీర్ ప్రారంభం నుంచే నాకు మంచి పాత్రలు వచ్చాయి. నా పాత్రకు ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్ట్‌లనే ఎంచుకున్నాను. ప్రతీ సినిమాకు హోమ్ వర్క్ చేస్తాను. కొన్ని సినిమాల కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను. యాక్షన్ సన్నివేశాలు కూడా డూప్ లేకుండా చేస్తాను. 'నవరస' సిరీస్ చేసినప్పుడు కాస్ట్యూమ్ కారణంగా కొన్ని గంటలపాటు వాష్‌రూమ్‌కు కూడా వెళ్లలేదు. 'బహిష్కరణ'లో ఇంటిమేట్ సన్నివేశాలు చేసే సమయంలో అందరినీ బయటకు పంపి వాటిని చిత్రీకరించారు. అయినా ఆ సీన్ చేసే సమయంలో కొంచెం గందరగోళానికి గురయ్యాను. ఇప్పటివరకు ఇలాంటివి చేయలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' మంచి సినిమా. నా పాత్రకు నేను ఎంతవరకు న్యాయం చేయగలను అనేది నా చేతిలో ఉంటుంది. సినిమా ఫలితం విషయంలో నేనేం చేయలేను. నా పాత్రకు అనుకున్నదానికంటే మంచి స్పందన వచ్చింది. 'సోషల్ మీడియాలో వచ్చే నెగెటివిటీ గురించి పట్టించుకోను. నా గురించి ఎవరైనా తప్పుగా రాసినప్పుడు చదివి బాధపడతాను. కానీ వెంటనే మర్చిపోతాను. ఇతరుల కోసం పనులు చేయడం మానేశాను. నా పెళ్లిపై కూడా ఎన్నో వార్తలు వచ్చాయి. అలా వస్తున్నాయని నేను పెళ్లి చేసుకోలేను కదా. సమయం వచ్చినప్పుడు చేసుకుంటాను' అని చెప్పారు.



పంద్రాగస్ట్ సినిమాల విడుదల

వరుస సెలవుల కారణంగా నిర్మాతల ఉత్సాహం

ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విడుదలయ్యే సినిమాల సంఖ్య పెరుగుతోంది. ఆగస్టు 15న ఇండిపెండెన్స్ డే సెలవు రోజు. ఆ తర్వాత శుక్ర, శని, ఆదివారాలు. సోమవారం రాఖీ పండుగ కావటంతో నిర్మాతలు సినిమాల విడుదలకు మొగ్గుచూపుతున్నారు. తొలుత ఇదే తేదీన అల్లు అర్జున్- సుకుమార్ 'పుష్ప 2 ది రూల్' సినిమా విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే లీ షూట్స్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ 6కి వాయిదా పడింది. దీంతో చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలు ఆగస్టు విడుదలకు పోటీ పడుతున్నాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్'. 2019లో ఇచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీకి ఇది సీక్వెల్. సంజరుదత్ విలన్‌గా నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది. అలాగే నివేదా థామస్, ప్రియదర్శి ముఖ్యపాత్రల్లో నటిస్తున్న '35 ఇది చిన్న కథ కాదు' మూవీ కూడా అదే తేదీన విడుదల అవుతోంది. 'మ్యాడ్' సినిమాతో తెరంగ్రేటం చేసిన ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా వస్తున్న రెండో సినిమా 'ఆరు' కూడా అదే రోజున విడుదల అవుతోంది. తాజాగా ఈ లిస్టులోకి 'మిస్టర్ బచ్చన్' మూవీ కూడా వచ్చి చేరింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రవితేజ హీరోగా నటిస్తున్న సినిమా రూపుదిద్దుకుంది. బాక్సాఫీసు వద్ద రామ్, రవితేజ ఇద్దరూ పోటీపడటం ఇది రెండోసారి. 2021లో రామ్ పోతినేని 'రెడ్' మూవీ, రవితేజ 'క్రాక్' మూవీ కూడా సంక్రాంతికే విడుదలై హిట్టుగానూ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కోలీవుడ్‌లో విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' మూవీ కూడా ఆగస్టు 15నే విడుదలవు తోంది. మాళవిక మోహనన్ ముఖ్యపాత్రలో నటించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com